క్లుప్తంగా

నేడు మండల సమావేశం

గుడుపల్లె: స్థానిక స్త్రీశక్తి భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తాజ్ మస్రూర్ తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

నేడు ఉచిత మోగా కంటి వైద్య శిబిరం

కుప్పం: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మోగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సాయిమాత సేవా ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆస్పత్రిలో వైద్యులు వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని చెప్పారు.

సచివాలయ ఉద్యోగులకు శిక్షణ తరగతులు

రొంపిచెర్ల: గ్రామ సచివాలయ ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేంద్ర శనివారం తెలిపారు. మండలంలోని 8 గ్రామ సచివాలయాల్లో 40 మంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సీఎంఎస్ఎస్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 18, 19, 20, 21, తేదీల్లో రోజుకు 10 మంది చొప్పున నాలుగు రోజులకు 40 మందికి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సచివాలయ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ సిబ్బంది నిరసన

పుంగనూరు: అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని నిరసన తెలిపారు. మండలంలోని రాంపల్లె వద్ద గల ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులు ఐదవ రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

రాజనాలబండలో ప్రత్యేక పూజలు



చౌడేపల్లె: సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాలబండలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, చౌడేపల్లెలోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయాన్నే ఆలయాన్ని శుద్ధిచేసి అభిషేకాలు, అర్చనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు స్వామివారికి పూజలు చేసి పాదముద్రలపై నిలబడి ప్రమాణాలు చేశారు. భక్తులతో రాజనాల బండ ఆలయం కిటకిటలాడింది.

సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సంబరాలు



చిన్నారుల నృత్య ప్రదర్శన

పుంగనూరు: పట్టణంలోని సీఎస్ఐ హట్సన్ మెమోరియల్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు సంబరాలను నిర్వహించారు. చిన్నపిల్లలచే క్రీస్తుజననం వృత్తాంతము తెలిపే ప్రదర్శనను శనివారం నిర్వహించారు. చిన్నపిల్లల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఏసుక్రీస్తు కీర్తనలు ఆలపించారు. పాస్టర్ రాకేష్, ప్రతినిధులు ఎస్తేరురాణి, రవికుమార్, సురేష్ క్రిస్టఫర్, దేవప్రకాష్, హేమంత్ హేంబ్రీ, రాజ్‌కుమారి, నాగరాజు, బాబుసుధాకర్, సత్తిరాజు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం



సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న పీసీ కమిటీ చైర్మన్ రస్నా

సోమల: మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినన విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఎగ్జిబిషన్)ను పాఠశాల హెచ్‌ఎం కుసుమాంబ ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రస్నా శనివారం ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు పలు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెల మృతి



గాయపడ్డ గొర్రె

సదుం: కుక్కలదాడిలో గొర్రెలు, కోళ్లు మృతి చెందిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. బాధితుల కథనం మేరకు, గొంగివారిపల్లెకు చెందిన మహదేవ ఇంటి వద్ద శుక్రవారం గొర్రెలను వదిలి పనులకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. సాయంత్రం వీధి కుక్కలు దాడి చేయడంతో ఎనిమిది గొర్రెలు చనిపోగా, మరికొన్ని గాయపడ్డాయి. రమణకు చెందిన ఏడు కోళ్లను కుక్కలు చంపివేశాయి.

బడుగుల గుండె చప్పుడు సీఎం జగన్



సామాజిక సాధికార బస్సుయాత్ర ర్యాలీ



బస్సు యాత్రలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: పలమనేరులో శనివారం సామాజిక సాధికారత పరఢవిల్లింది. సాధికార యాత్ర విజయవంతం అయ్యింది. జగనన్న అండతో తాము సాధించిన సాధికారతను బీసీ.ఎస్సీ.ఎస్టీ, మైనారిటీ వర్గాల నేతలు ప్రజలకు వివరించారు. ర్యాలీలో భారీగా పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకోగానే జై జగన్ నినాదాలు మిన్నంటాయి. సభలో ఆసాంతం వ్యక్తల ప్రసంగాలు జనం ఆసక్తిగా విన్నారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందని వక్తలు వివరించారు.

వైఎస్సార్ సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని వైస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. సామాజిక సాధికార సభలో పలమనేరు నియోజకవర్గ నాయకులు ఆకుల గజేంద్ర, కన్వీనర్లు బాలగురునాథ్, జాఫర్, బాలాజీనాయుడు, పట్టణ కన్వీనర్ మండీసుధా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇంత వరకు ఏప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అన్నివర్గాలకు సామాజిక న్యాయం కలిగిందని తెలిపారు. పలమనేరు నియోజవర్గం గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. నవరత్నాలు ద్వారా పేదలకు మేలు కలిగి వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు.

డిప్యూటీ సీఎంలకు సన్మానం

కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎంలు అంజాద్‌బాషా, నారాయణ స్వామిని పట్టణ కన్వీనర్ జాఫర్ సన్మానించారు. ఈ సందర్భంగా మైనారిటీలకు ఈ ప్రభుత్వంలో జరిగిన మేలును స్థానిక మైనారిటీ నేతలు వివరించారు.



డిప్యూటీ సీఎంలను సన్మానిస్తున్న పలమనేరు పట్టణ కన్వీనర్ జాఫర్



మాట్లాడుతున్న ఆకుల గజేంద్ర, మండీసుధా



బాలగురునాథ్, బాలాజీనాయుడు

హోరెత్తిన ర్యాలీలు

సామాజిక సాధికార బస్సుయాత్రకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జనం హోరెత్తారు. ఆమేరకు పట్టణంలోని పెద్దచెరువు వైపు నుంచి బైరెడ్డిపల్లి, వీకోట మండలాల ప్రజలు, గంగవరంలోకి గంగవరం, పెద్దపంజాణి వాసులు, స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి పలమనేరు రూరల్ మండల ప్రజలు ర్యాలీగా వచ్చి బస్సుయాత్ర ప్రధాన ర్యాలీకి తరలివచ్చారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్లు జాఫర్, మోహన్‌రెడ్డి, బాగారెడ్డి, బాలాజీనాయుడు, బాలగురునాథ్, కేశవులు తదితరులతోపాటు ఆయామండలాలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రులకు ఆత్మీయ స్వాగతం



జగనన్న జగనన్న..



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభిస్తున్న మంత్రులు, జెడ్పీ చైర్మన్



ఉరకలేసిన ఉత్సాహం



ఇది కాదా అభిమానం అంటే.

గంగవరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు



వైఎస్సార్ విగ్రహావిష్కరణలో నారాయణస్వామి, పెద్దిరెడ్డి, వెంకటేగౌడ

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ



పార్టీ కార్యాలయ ప్రారంభంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే

గంగవరం: గంగవరం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయ భవనాన్ని శనివారం మంత్రులు చేతులు మీదుగా ప్రారంభించారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, అంజాద్‌బాషా, గుమ్మనూరు జయరాం, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎమ్మెల్సీలు భరత్, రమేష్‌యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారతే జగనన్న అజెండా



మాట్లాడుతున్న డిప్యూటి సీఎం అంజద్‌బాషా, పక్కన ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎమ్మెల్సీలు భరత్, రమేష్‌యాదవ్

గంగవరం: రాష్ట్రంలో సామాజిక సాధికారత నినాదంతో జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజద్‌బాషా తెలిపారు. పలమనేరు పట్టణంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికార యాత్ర కార్యక్రమానికి హాజరైన ఆయన గంగవరంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో వెనుకబాటుకు గురైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఏ ప్రభుత్వమూ న్యాయం చేయకపోగా పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేశాయని చెప్పారు. ఈ ప్రభుత్వంలో తమలాంటి వెనుకబాటుకు గురైన ఇదే సామాజిక వర్గాలన్నింటికీ రాజ్యాధికారం కల్పించి ఘనత జగనన్నకే దక్కిందన్నారు. చంద్రబాబు అయితే గతంలో ఓ సమావేశంలో ఎవరైనా ఎస్సీ కులంలో పుట్టాలని కోరుకుంటారా అని వ్యాఖ్యానించడం ఆ సామాజిక వర్గాన్ని కించపరచడం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఓటు బ్యాంకు కోసమే అన్ని సామాజిక వర్గాలను ఉపయోగించుకున్నారే తప్ప చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలు ఇంకా బాగుపడాలన్నా, మన బిడ్డల భవిష్యత్ బాగుపడాలన్నా వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ, టీటీడీ బోర్డు మెంబర్ అశ్వత్‌నాయక్, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డిపల్లి రెడ్డెప్ప పాల్గొన్నారు.

25న కనకదాస విగ్రహావిష్కరణ

శాంతిపురం: ఈ నెల 25న కుప్పంలో కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు ఎమ్మెల్సీ భరత్ తల్లి పద్మజమ్మ తెలిపారు. ఆమె శనివారం కొలమడుగు పంచాయతీలో పర్యటించారు. కురబ కులస్తులు ఆరాధించే కనకదాస జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆమె రెడ్లపల్లిలో కురబ కుల పెద్దలతో కలిసి విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. రానున్న ఎన్నికల్లో కుప్పంలో పోటీ చేయనున్న తన కుమారుడు భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తకోటలో వికసిత్ భారత్

చౌడేపల్లె: పేదల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. మండలంలోని ఏ.కొత్తకోట, చౌడేపల్లె గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. వీడియోల రూపంలో చిత్రాలను ప్రదర్శించారు. కళాజాతా, నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈఓపీఆర్డీ కృష్ణవేణి, సర్పంచ్ రిజ్వానా, ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ యాదవ్, జేఈ ధనుంజయుడు తదితరులున్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాల సంక్షేమం

- వైఎస్సార్ సీపీకి అండగా ఉంటాం
- స్పష్టం చేసిన వివిధ సామాజికవర్గాల నేతలు, మేధావులు



మేధావుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెంకటేగౌడ, వివిధ సామాజికవర్గాల నేతలు

పలమనేరు: జగనన్న పాలన అన్నివర్గాలకు మేలు చేసిందని అందుకే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా ఉంటామని మేధావులు స్పష్టం చేశారు. పలమనేరులో శనివారం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా గంగవరంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో వివిధ సామాజిక వర్గాలు, మేధావులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల తరఫున డాక్టర్ మమతారాణి మాట్లాడుతూ వైద్య రంగానికి జగనన్న అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘ నేత సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏపీలో విద్యారంగం బాగుందని, ఇతర రాష్ట్రాలు సైతం ఇక్కడి విధానాలను అమలు చేస్తామనడం గొప్ప పాలనకు సాక్ష్యమని తెలిపారు. న్యాయవాదుల సంఘం తరఫున అడ్వకేట్ పరమశివప్ప మాట్లాడుతూ న్యాయవాదులకు ఈ ప్రభుత్వం అండగా నిలిచిందని, కొత్తగా ప్రాక్టీస్ చేసే న్యాయవాదులకు వైఎస్సార్ లానేస్తం భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. కాపు నేత సుధాకర్ మాట్లాడుతూ కాపు సామాజిక ర్గానికి వైఎస్సార్ సీపీలో ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది జగనన్నేనని తెలిపారు. మైనారిటీల నేత రహ్మతుల్లా మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసింది నాడు వైఎస్ అయితే నేడు జగనన్నేనని పేర్కొన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ కొనసాగించాలని ఆసంఘ నేత రఘు తెలిపారు. ఫాదర్ త్రిమూర్తి మాట్లాడుతూ క్రైస్తవులకు మేలు చేస్తూ చర్చిఫాదర్లకు జీతాలనిచ్చినే దేవుడు జగన్ అని పేర్కొన్నారు. ఎస్సీ సంఘ నాయకుడు పుష్పరాజ్ మాట్లాడుతూ సమస్యను విన్నవించిన వెంటనే అంబేడ్కర్ భవనానికి ఎంపీ నిధుల ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఎస్టీ సంఘం రాష్ట్రనేత కోనేటి దివాకర్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ పెద్దపీట వేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయా సామాజికవర్గాలు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకటేగౌడ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీల్, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు మొగసాల రెడ్డెప్ప, ముఖ్య నాయకులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, సుభాష్ చంద్రబోస్, ఆరేళ్ల జయప్ప తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్ మహేష్‌కు ఎక్సలెన్సీ అవార్డు



పుంగనూరు: పట్టణంలోని చండీనా కరాటే మాస్టర్ రెడ్డి మహేష్‌కు వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ఎక్సలెన్సీ అవార్డును ప్రదానం చేసింది. చెన్నైలో శనివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళిసైసౌందర్యరాజన్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్లకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డిమహేష్‌ను పలువురు అభినందించారు.

ప్రయోగాలతో మేధస్సుకు పదును

రొంపిచెర్ల: విద్యార్థులు సైన్సు ప్రయోగాలు మేధస్సుకు పదును పెడతాయని రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి తెలిపారు. ఆమె శనివారం పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ సైన్సు ప్రయోగాలు చేయడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం బయట పడుతుందన్నారు. ఉపాధ్యాయులు దానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని చెప్పారు. 3 నుంచి 9 వతరగతి విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలించి మండల స్థాయి సైన్సు మేళాకు విద్యార్థులను ఎంపిక చేశారు. త్వరలో జరిగే మండల స్థాయి సైన్సు మేళాలలో విద్యార్థులు మచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గేమ్స్‌లో కుప్పం విద్యార్థుల ప్రతిభ

కుప్పం: ఇంటర్ పాలిటెక్నిక్ అండ్ గేమ్స్ రీజియన్ మీట్‌లో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్టు కళాశాల యాజమాన్యం తెలిపారు. కలికిరిలో రెండు రోజులు జరిగిన క్రీడల్లో జావ్‌లిన్ త్రోలో ప్రవీణ్ 38.6 మీటర్ల లక్ష్యాన్ని సాధించి స్వర్ణ పతకాన్ని సాధించినట్టు తెలిపారు. షాట్‌పుట్‌లో గోవిందరాజులు కాంస్య పతకం, గౌస్, సంతోష్, తరుణ్, హేమకేష్ కాంస్య పతకాలు సాధించినట్టు పేర్కొన్నారు. వాలీబాల్‌లో సుహేల్ ఖాన్, అజయ్, తరుణ్, రీహాన్, ఎహసాన్, సంతోష్, చరణ్, మెహతాబ్ స్వర్ణ పతకాలు సాధించి స్టేట్ లెవెల్ మీట్‌కు అర్హత సాధించినట్టు తెలిపారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ చైర్మన్ సునీల్ రాజ్ అభినందించారు.

సైన్స్ ఫేర్‌కు అపూర్వ స్పందన



పరిశీలిస్తున్న ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి

పుంగనూరు: ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్‌ఫేర్‌కు అపూర్వ స్పందన లభించింది. పట్టణం, మండలంలోని 138 పాఠశాలల్లో శనివారం సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని ఎంఈవోలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి ఆధ్వర్యంలో ఆయా ఉపాధ్యాయులు నిర్వహించారు. విద్యార్థులు రకరకాల ప్రయోగాలు నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ మేధో సంపత్తిని పెంపొందించేందుకు ఈ ప్రయోగాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి మండల స్థాయి పోటీలకు పంపుతామన్నారు.

జాతీయ స్థాయికి కందూరు విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సోమల: జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు కందూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమశ్రీ, సాయి కుమార్ ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి నిర్వహించిన పోటీల్లో బాలికల విభాగంలో 2వ స్థానం, బాలుర విభాగంలో 3వ స్థానంలో చిత్తూరు జిల్లా జట్టు నిలిచిందన్నారు. ఈ పోటీలలో హేమశ్రీ, సాయి కుమార్ జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు షకీల్, సర్పంచ్ మసూద్, ఎంపీపీ ఈశ్వరయ్య, ఫిజికల్ డైరెక్టర్ చిన్నప్ప పాఠశాల కమిటీ చైర్మన్ గాలి సురేష్, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు ఈ రెండు నెలలు కీలకం

పులిచెర్ల(కల్లూరు): పదవ తరగతి విద్యార్థులకు రాబోవు ఈ రెండు నెలలు కీలకమని ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. కల్లూరు హైస్కూల్లో శనివారం మొదటి సంగ్రహణాత్మక పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని తెలియజేయడానికి వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాబోవు పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.